26.11.50

నెం ని 45 విడి ప్రతికి 0—I—4

బుష్‌కోట్లు బుష్‌షర్టు
నెక్కర్లు, ప్యాంట్లు
తక్కు అందము
చౌకలో తామేసాటి
పాటిల్ బ్రదర్స్
రెడిమేడ్ క్లాత్ స్టోర్సు
(Vijay) సుల్తాన్‌బజార్ హైదరాబాదు వ.

గోలకొండ పత్రిక

తెలంగాణము నుండి వెలువడు ఏకైక జాతీయ దిన పత్రిక

వాసుదేవ వారి
ఫైరో—ద్రాక్ష
నరాల బలహీనత గల వారికి దివ్యౌషధము
రక్తాన్ని శుద్ధపరచును
వాసుదేవ ఆయుర్వేద ఫా
సుల్తాన్‌బజార్ — హైదరాబాదు [వ]
[శాస్త్రీయ ఆయుర్వేదపు మందులను
భారీయెత్తున తయారుచేసే సంస్థ]

100443

సంపుటము 3 | హైదరాబాదు, దక్కన్ శా. శ. ౧౮౭౨ విళంబినామ సం॥ కార్తీక ౮ ౨ (26-11-50) ఆదివారము | సంచిక 327

'గోర్వాలా కమిటీ' నివేదిక సూచనల సారాంశం

ఉద్యోగులను తొలగించాలి; హాలీసిక్కా రద్దుచేయాలి; హైదరాబాదు-టు-ఢిల్లీ-బొంబాయిలలోని ప్రభుత్వభవనాలను విక్రయించాలి

హైదరాబాదు నవంబరు 24

"మూడు ప్రతిపాదనలు అంగీకరింపబడితే ప్రతియేటా వ్యయపరచబడేవలసిన దానిలో 3.5 కోట్ల రూపాయల ఖర్చు తగ్గుతుంది. దీనితోటి 1.14 కోట్ల రూపాయల జారీ గ్లక్ష కంటె తక్కువగా ఉన్నప్పటికి 2 కోట్ల రూపాయల మిగులు కలదై అని గోర్వాలా కమిటీ నివేదిక తెలుపుతోంది. మైనులుగా భావించే 2 కోట్లనుండి 1 కోటిరూపాయలు ఆరోగ్యవిద్యాసౌకర్యాల అభివృద్ధికి వినియోగింపబడవచ్చునని కూడా ఆ నివేదిక సూచిస్తోంది.

ప్రభుత్వ పాలనాయంత్రంలో యీక్రింద సూచింపబడిన మార్పులను వ్యక్తపరుస్తూ గోర్వాలా కమిటీ తన నివేదికను హైదరాబాదు ప్రభుత్వానికి అందించింది. అనీ నాడు ప్రతిగా ప్రకటనార్థం ప్రభుత్వం చే ప్రచురింపబడినై.

తమకు తెలుగు అంగీకరింపబడితే ప్రాంతీయ అంతా పెంచుటకు పూనిపోయి మిగులును. బడుతుందని గోర్వాల కమిటీ తెలుపుతోంది

గోర్వాలా కమిటీ సూచనలు యీ క్రింది విధంగా ఉన్నై.

ఆర్థిక వ్యయమాన్యం బలహీనంగా ఉంది, కాబట్టి ఒక ఆర్థిక సంస్థాన్ని నియమించాలి.

హాలీ సిక్కా రద్దు 1951 ఏప్రిల్ 1 వ తేదీనుంచి అమలుజరపబడాలి. ఇండియన్ కరెన్సీ యే చలామణీ కావాలి. 1951 నవంబరునుంచి ప్రభుత్వ తీరకాలన్నీ ఇండియన్ కరెన్సీలోనే జరగాలి, వాటికి ప్రభుత్వం నిర్ణయించిన మారకం రేటు తెలుపబడాలి.

'అమీరా, స్టేట్- వినోదభాగి రద్దు చేయబడాలి. దానివల్ల 4 లక్షల రూపాయల మిగులు కలదై, అమీరభాగి ఎందుకు పనికి రానిది, భోగభాగ్యల పర్యంతో కూలుపడ్డాడి.'

'ఢిల్లీ, బొంబాయిలలో సంస్థానానికి చెందిన భవనాలన్నై. అవన్నీ అమ్మకపడ ఉండటం అవసరం. ఆ విధంగా సంస్థానానికి చెలామణిలోనున్న భారకాలన్నింటిని ప్రభుత్వం విక్రయించి ఆ డబ్బాన్ని అత్యావసర పథకాలకు వినియోగించాలి.'

సమాచార శాఖ 'హైదరాబాదు-టు-డే' అనే పత్రికను ప్రచురిస్తోంది. అది పట్టి వృథా అయిన పని. దానికి ఎంతో పరిశీలి. దివా దానివల్ల కలిగే లాభం మా కేమీ కనబడలేదు. దాన్ని వెంటనే ఆపుచేస్తే 1, 28, లేదా రూపాయల యేటా లాభం కనిపిస్తుంది.'

ఎన్నికల జాబితాలో దిద్దు బాటు

హైదరాబాదు, నవంబర్ 26:

ఎన్నికల జాబితాలోని తండ్రిపేరు, భర్త పేరు, వయస్సులు, అడిరం తప్పులు వగైరాల తప్పులు సమాచారానికి సంబంధించిన పదజోడీపదములను దిద్దుబాటు చేయుట 1950 ప్రజా ప్రాతినిధ్యపు [ఎన్నికల జాబితాల తయారు చేయుట] నిబంధనలలో స్పష్టముగా లేకపోవటమే, ఇటువంటి దిద్దుబాట్లు హక్కులు దాఖలుచేసే వర్గంలోగానీ, తీసివేసే వర్గంలోగానీ లేవు కాబట్టే, పోటుర్లు, ఎన్నికల జాబితాలలో ఇటువంటి దిద్దుబాట్లకొరకు దరఖాస్తులను ఎన్నికల రిజిస్ట్రేషన్ అధికారులకు పంపుటకు అనుమతి ఇవ్వవలెనని నిర్ణయించనైనది. ఎన్నికల అధికారి కార్యాలయ ప్రకటన తెలుపుతోంది.

జిల్లాలలోని విద్యారోగ్య పరిస్థితులు

సవ్యంగా ఉండేలా చూడవలసిందిగా జిల్లా అధికారులకు సూచన

హైదరాబాద్, నవంబర్ 26:

రమ జిల్లాలో ప్రజారోగ్యం, విద్య, గ్రామీణ పునరుద్ధరణ సవ్యంగా జరుగుతున్నదీ లేదీ చూచుకుంటూ ఉండవలసి. దిగా హైదరాబాద్ ప్రభుత్వం అందరు కలెక్టర్లకు సివిల్ అడ్మినిస్ట్రేటర్లకు తత్ఫలితమే చేసింది. స్కూళ్ళు, ఆస్పత్రులు, కోఆపరేటివ్ సొసైటీలు, ఇన్సెక్టర్లు, కోఆపరేటివ్ అసిస్టెంట్ రిజిస్ట్రార్ల కార్యాలయాలను తనిఖీ చేసే హక్కు మరియు కలెక్టర్లకు ఇవ్వవలసిందిగా ప్రభుత్వం రెవెన్యూ బోర్డుకు ఆదేశించింది. వివిధ పనుల విజిటర్స్ బుక్కులలో తమ అభిప్రాయాలను వ్రాస్తుంటారు. ఇలా వ్రాసిన తర్వాత వీరు ఇచ్చిన అభిప్రాయం రెవెన్యూ బోర్డుకు ప్రభుత్వానికి తెలియబడుతుంది. జిల్లా అధికారులు ఇది తేలుగా తమ కిందివారికి తెలుపుతారు. కాబట్టి అధికారులను ఇవ్వవీలు లేదు.

డాక్టర్ సర్వేపల్లి వెంకటస్వామి, యమ్.ఆర్. సి. పి. గారికి పద్మశాలి యువజనుల అభినందన

హైదరాబాదు, నవంబ. 25

యీనెల 25 వ తేదీ సోమవారము సాయంకాలము 7 గంటలకు హైదరాబాద్ స్టేట్ పద్మశాలి మహాసభ అధ్యక్షులైన కాండా లక్ష్మణకవిలు గారి అధ్యక్షతలో హైదరాబాద్ స్టేట్ పద్మశాలి యువజన సంఘము వారి యాజమాన్యాన లండన్ యూనివర్సిటీలో శతకం పొంది పరీక్షలో ప్రథమ స్థానమందు ఉత్తీర్ణులై, ఎం. ఆర్. సి. పి. పట్టము పొందిన శ్రీ డాక్టర్ వర్సా వెంకట స్వామిగారి అభినందనార్థమై పద్మశాలి భవనములో సభ జరుపబడును. పద్మశాలి యువజన సంఘ కార్యదర్శి గారు అభినందన పత్రము సమర్పించిన తర్వాత పద్మశాలి ప్రముఖులైన శ్రీ సుంకర వర్సయ్య పంతులు గారు శ్రీ మామిడి రామన్న గారు శ్రీ యమ్ రామన్నగారు శ్రీ వెన్న శేషప్ప గారలు అభినందిస్తూ తమ్మనే చిరి. సభాధ్యక్షుల అభినందనానంతరం కార్యదర్శి గారి కృతజ్ఞతలతో సభ ముగింపబడినది.

గాంధీస్మారకనిధి హైదరాబాదుశాఖ

సంచాలకుడుగా రామకిషన్‌భూత్ నియామకం

హైదరాబాదు నవంబరు 25

గాంధీస్మారకనిధి అధ్యక్షులు డాక్టర్ రాజేంద్రప్రసాద్ గాంధీస్మారకనిధి హైదరాబాద్ శాఖకు శ్రీరామకిషన్‌భూత్‌ను సంచాలకుడుగా నియమించారు

ఇంకా డాక్టర్ రాజేంద్ర ప్రసాద్ గారు మాట్లాడుచుండగా బోరున 12 గుండెపోటులు గల ఈ అధ్యాయిని బోర్డును తామరకట్ చేసారు.

స్వాగతోపన్యాసం దత్తిగా వి. రామకృష్ణరావు, శ్రీ ఉపేంద్ర సమరూరిహైదా, కె. విశ్వనాథన్, లోకల్ దాస్ మనేక్, కె.ఎన్. వైద్య, గోపాలకిషన్ జోషి మాట్లాడారు. ఈ అమావాసు అలీఖాన్ డాక్టర్. జి. ఎస్. మెల్‌కోటే, అప్పారావు దేశముఖ్, ఎమ్. ఎస్. రాజలింగమ్ శ్రీరామ్ భాంగ్రియా. ఈ బోర్డు సమావేశంలో ప్రజాహిత కార్యములు కొంకు గాంధీసిద్ధాంతాలపై నడుపబడే కార్యక్రమాలకు స్మారక నిధిమంజి డబ్బును మంజూరుచేస్తుంది. ఇక్కడ తీర్మానాలు చేయబడినవిధంగా 7) వంతు అనగా 12 లక్షల రూపాయల వాయిదరాబాదు సంస్థానానికి కేటాయించబడినవి.

మద్రాసుకు 135 టన్నుల పాలపొడి

ఇప్పటివరకు స్వీకరించి అయిన వివరం

మద్రాసు, నవంబరు 24

సంయుక్తరాజ్య సమితి అంతర్జాతీయ పిలుపు అత్యవసరపరచినందుండి యిప్పటికి మద్రాసు రాష్ట్రానికి 135 టన్నుల పాలపొడి సమకూరి చేరుచుండింది.

ఈ పాలపొడి ఆపాధ శరణార్థులకు దత్తరా, హరిజన హాస్టళ్ళద్వారా, పాఠశాలలద్వారా, దాతలద్వారా పాలవస్తువులేని పిల్లలకు సప్లయి చేయబడింది.

12 సంవత్సరాల లోపువయస్కుల పిల్లలకే యీ పాలపొడి సప్లయి జరిగింది.

కూరగాయల పత్తినాల మొక్కల అమ్మకం

భారాయంలో కైర్వ్ తెలంగాణ్ బోర్డు వరంగల్ పరిసరాలలో వ్యవసాయ శాఖకు సంబంధించిన మొక్కల పెంచేశాలలో చలికాలపు కూరగాయల మొక్కలు ఆదివారాలు, సెలవు దినాలలోనిస్తే, ప్రతిదినము ఉదయం 5 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటలవరకు మరల 2 నుండి సాయంత్రం 5 గంటలవరకు అమ్మబడగలవు. 100 మొక్కలధరతో క్రింది వివరాలు గల కూరగాయల పత్తినాలు ప్యాకెట్లులో దొరుకును. ఒక ప్యాకెట్టుధర రెండు అణాలు.

టమాటా, వంకాయ, పచ్చిమిరపకాయలు 11.1-0-0. ఈ పైమొక్కలే కాక చలికాలపు అన్ని కూరగాయల పత్తినాలు ప్యాకెట్టులలో దొరుకును. ఒక ప్యాకెట్టుధర రెండు అణాలు.

వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ కార్యవర్గం

లక్నో, నవంబరు 24

కాకవర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ అధ్యక్షుడు శ్రీ ఎం. చలపతిరావ్ ఫెడరేషన్ కార్యవర్గాన్ని నియమించి అందులో సభ్యులుగా ఉన్నవారి పేరేషరుపరిచారు.

ఆ కార్యవర్గంలో యీ క్రింది వారున్నారు:

పెద్దాపురం నిడదవోలు చతుర్వేది (వింధ్య ప్రదేశు), ఎస్. రఘుపాతధయ్యర్ (మద్రాసు), ఎ.సి.జాలీ (పంజాబ్), ఎం.వి.నేగి (బొంబాయి), కె. రామారావు (బిహార్), ఎల్. ఎన్. పూకాన్ (అస్సాం), హెచ్. ఎస్. దొరైస్వామి (మైసూర్), తుషార్ కాంతి బోస్ (పశ్చిమ బెంగాల్), ఎస్. పి. కాక్కర్ రాజక్ (బొంబాయి). పూర్ణచంద్ర జైన్ (రాజస్థాన్), కె. విశ్వనాథ్ (ఢిల్లీ), పి. పరమేశ్వరన్ (అలువాన్నూర్- కొచ్చిన్), నందలాల్ బిష్ (పంజాబు), వి.వి. రాజేశ్వరరావు (హైదరాబాద్), శ్రీకాంత్ జాకూర్ (బిహార్), పి.ఎస్. మహాపాత్ర (ఒరిస్సా), కె.యస్. రామస్వామి (మద్రాసు), కారా చంద్రసుప్త (పెప్సు), ఎ.కె. గంగూలీ (ఢిల్లీ), పి. హిందూర్ (పశ్చిమబెంగాల్), పి. హనుమంతరావు (మద్రాసు), ఎస్.పట్వర్ధన్ (పి. పి), యు జి.రావు (బొంబాయి), టి. కృష్ణం డెడ్ (ఢిల్లీ-శోభాకారి), జె పి. చతుర్వేది (ఢిల్లీ-కార్యదర్శి), జ్వాలాసింగ్ (యు పి. కార్యదర్శి)

ప్రభుత్వోద్యోగాలలో మహిళలకు ప్రవేశం

కొత్త నిబంధనలతో ప్రవేశార్హతను కల్పించటానికే ప్రభుత్వం నిశ్చయించిందని మద్రాసు మంత్రి శ్రీ గోపాలరెడ్డి స్పష్టీకరణ

మద్రాసు, నవంబర్ 25.

"ప్రభుత్వోద్యోగాలలో యెక్కువమంది మహిళలకు స్థానాలు లభించాలంటే కొత్తనిబంధనలు రూపొందించటమే సరియైన మార్గమని నా అభిప్రాయం" అని మద్రాసు ప్రభుత్వ ఆర్థిక శాఖా మాత్యులు శ్రీ వి. గోపాలరెడ్డిగారు తెలియపరిచారు.

నూతన రాజ్యాంగప్రకారం ప్రభుత్వోద్యోగాలకు వంశ పారంపర్యపద్ధతి చివరకు పడ్డాడు. అయితే పల్లెటూళ్ళలో సర్వీస్ కమిషన్ అర్హులైన స్త్రీలను అధికార పదవులలోకి ఎన్నుకోవటం కష్టమని, పదవులైన వారుంటే స్త్రీలను పోలీసు శాఖలోకి గూడా తీసుకోవటానికి సంకోచించాల్సిన అవసరం లేదనీ కూడా శ్రీ గోపాలరెడ్డిగారు ఆ సందర్భంలో తెలియచేశారు.

మహిళల ఉద్యోగాల విషయంలో సెలవులు మున్నగువాటికి సంబంధించిన నిబంధనలు తయారు చేయుచున్నామని కూడా ఆయన స్పష్టీకరించారు

సంస్కృతి సంమోత్సవము

హైదరాబాదు నవ, 1950

28 నవంబర్ సాయంకాలము 5-30 గంటకు నిజామియా శిక్షణ పాఠశాలలో శ్రీ మాడపాటి హనుమంతరావు పంతులుగారి అధ్యక్షతన సంస్కృతి సంమోత్సవము జరుగును.

కార్యక్రమమున ఆంధ్ర మహాకవి పద్మశ్రీ కట్టమంచి రామలింగారెడ్డి, పి.వి.రాజమన్నారు, పి.వి. రాజగోపాలరావు, పి.వి. నరసింహారావు, పి.వి. నరసింహారావు, పి.వి. నరసింహార

గోలకొండ పత్రిక
విశ్వావసు సం॥ కార్తీక బు॥ ౨ ఆదివారము

రైతులకు ఋణసౌకర్యాలు

కేంద్ర శాసనసభలో రిజర్వు బ్యాంకు నియమావళి సవరణ బిల్లును సెలెక్టు కమిటీకి పంపవలెనని భారత ప్రభుత్వ ఆర్థికశాఖామంత్రి శ్రీ చింతామణి దేశముఖ్ చేసిన ప్రతిపాదన అంగీకరింప బడినది. ఈ సందర్భమున జరిగినచర్చలో అనేకవిషయాలను గూర్చి ప్రసక్తి వచ్చినది. అందులో ప్రత్యేకముగా గమనింపదగిన విషయము రైతులకు ఋణసౌకర్యము.

సుమతిశతకములో ప్రతి గ్రామమునకు అవసరమైన ముఖ్య లక్షణాలను పేర్కొనుచు అప్పిచ్చువాడు వైద్యుడు, ఎప్పుడు ఎడతెగక పారుయేరును లేనట్టి ఊరిలో ఉండగూడదని తెలుపబడినది. మనదేశములోని పరిస్థితులను పరిశీలించినచో సుమతిశతక కర్త చెప్పిన మాటలు అక్షరాల సత్యమనియెట్టివారైననుతో చక్రమానను.

మనదేశములో రైతు నిరుపేద. ప్రొద్దంతయు కష్టించి పనిజేసి నప్పటికిని, అతనికి సకుటుంబముగా రెండు పూటలు కడుపునిండ భోజనము కేయు అవకాశములేదు. రైతు దారిద్ర్యము నకుగల ముఖ్యకారణాలలో పేర్కొనదగినది అతని ఋణగ్రస్తత. ఇతర దేశాలతో పోల్చినప్పుడు మనరైతు మిక్కిలి స్వల్పమైనపంటను పండించుచున్నాడు. ఈ రెండువిషయాలు ఒకదానితో ఒకటి [illegible] సంబంధము కలిగియున్నవి. ప్రతి [illegible] మునకు యోదరో అప్పిచ్చువారు ఉన్నారు. కాని వారు విధించు విపరీతమైనవడ్డీలు తీర్చుటకే, రైతు ఎంతయో ప్రయాస పడవలసి వచ్చుచున్నది. ఎన్నిరూపాయలు రైతుచెల్లించినప్పటికిని అది వడ్డీక్రిందనే సరిపోవుచుండును. కొన్ని రాష్ట్రాలలో యీ విషయమై కొన్ని నియమాలను విధించుచు ఒక శాసనము కూడ చేయబడియున్నది. కాని యీ శాసనము సరిగా బలముజేయబడుట లేదని మాత్రము చెప్పకతప్పదు. ఒక మారు రైతు అప్పుదీసికొనినచో ప్రతి సంవత్సరము వడ్డీ చెల్లించుచున్నప్పటికినితరములతరబడిగా అప్పును చెల్లించలేని నిదర్శనాలను ఎన్నింటినైనను మనము చూపించవచ్చును. వ్యవసాయ కార్యకలాపాలను ప్రారంభించుచు సమయములో పెట్టుబడికై అతడు ఎవరిమీదనో ఒకరిమీద ఆధారపడక తప్పదు. మన ప్రాంతములో సాగు అను పద్ధతి యొకటి కలదు. దీనిప్రకారము రైతులకు తొలకరి సందర్భములో విత్తనాలను అప్పుగాయిచ్చి, తరువాత యిచ్చిన విత్తనాలకు మూడురెట్లు నాలుగురెట్లు పంటల సందర్భమున వసూలు చేయబడుచుండును. ఇదిగాక రైతుకు ఎరువులు మొదలైన ఇతర వ్యవసాయ అవసరాలకు తగినంత పెటుబడి కొన్ని ప్రదేశాలలో లభించని నిదర్శనాలు కూడ కలవు. ప్రభుత్వము తకావీ రూపకముగా యిచ్చు అప్పులు నూటికి ఒకరికైనను లభించవు. ఆ లభించినవారికి, అందులో అధిక భాగము ముడుపులకే సమర్పించవలసి వచ్చుచున్నది. తకావీ పంపకములో జరుగు అవకతవకలను మేము ఎన్నియోసార్లునిరూపించియున్నాము.

ఈ పరిస్థితులలో మన గ్రామాలలో నివసించు రైతులకు సరియైన ఋణ సౌకర్యములు కలుగజేయుటకై బ్యాంకింగ్ వ్యవస్థ వ్యాప్తి చెందవలసిన అవసరములేదు. రైతుల భూములను కుదువబెట్టుకొని వారికి స్వల్పకాల ఋణములను యిచ్చునట్టి విధముగా రిజర్వుబ్యాంకు చట్టము సవరింప బడవలెనని ఆచార్య రంగా గారు కేంద్ర శాసనసభలో తెలిపిరి. దేశమంతటను సరియైన ఋణ సౌకర్యములు కలుగజేయు విధముగా ప్రస్తుత పరిస్థితులకు సమీక్షించి, బ్యాంకింగ్ వ్యవస్థను సవరణ చేయవలసిన ఆవశ్యకతను ఆర్థిక శాస్త్రవేత్తలగు శ్రీ టి. టి. కృష్ణమాచారిగారు ఉద్ఘాటించిరి.

ఈ విమర్శలకు సమాధానము యిచ్చుచు, ఆర్థికశాఖామంత్రి చింతామణి దేష్‌ముఖ్‌గారు గ్రామీణులకు ఋణ సౌకర్యాలసమస్య మిక్కిలి ప్రధానమైనదే నని యీ ఒప్పుకొని నప్పటికిని యీ విషయమై తగిన యేర్పాటు జేయుటనుగూర్చి సూత్రము యేమియును చెప్పలేదు. రిజర్వు బ్యాంకుబిల్లు సెలెక్టుకమిటీకి పంపబడనున్నది. సెలెక్టుకమిటీవారు యీ విషయమై ప్రభుత్వమునకు తగిన సలహాలను యీయవలెను.

మన దేశములోని రైతుల స్థితిగతులను అభివృద్ధి చేయదలచినచో వారికి కావలసిన ఋణసౌకర్యములు కల్పించుట చాలా అవసరము. మన హైదరాబాదులో వ్యవసాయ సంస్కరణలు ప్రవేశ పెట్టబడినవి. ఆ సంస్కరణల ప్రకారము కౌలుదారుకు భూస్వామివద్దనుండి ప్రభుత్వముచే నిర్ణయింపబడిన ధర ప్రకారము భూమినికొను హక్కు సంక్రమించుచున్నది. కాని చాలా ప్రదేశాలలో రైతులు తమవద్ద తగినంతడబ్బు లేకపోవుటవలన చట్టరీత్యా తమకు సంక్రమించిన యీ హక్కును వదలుకోవలసి వచ్చుచున్నది. వ్యవసాయ బ్యాంకులద్వారా ప్రభుత్వము యీ పరిస్థితులలో రైతులకు ఋణ సౌకర్యాలను కలిగించినచో వ్యవసాయ సంస్కరణల చట్టముయొక్క ఉద్దేశము నెరవేరగలదు. లేకపోయినచో అట్లు జరుగజాలదు. అధికాహారోత్పత్తి చేస్తున్నవారికి భూమి మొదలైన తీరని నినాదములు రైతులకు తగినఋణసౌకర్యాలు లేకపోయినచో శుష్కప్రియములు మాత్రమే కాగలవు.

కాంగ్రెస్‌కు సోషలిస్టు పార్టీకి పొత్తుకలవదు

ఆచార్య నరేంద్రదేవ్ ప్రకటన

నాగపూర్ నవంబరు 24

"ప్రస్తుత పరిస్థితులలో కాంగ్రెసుతో సోషలిస్టు పార్టీకి అదర్శాల్లోనే భేదాలున్నాయి కనుక సోషలిస్టుపార్టీ యిప్పటి కాంగ్రెస్ పార్టీకి ఎట్టిపొత్తు కుదరబోదు." అని భారత సోషలిస్టుపార్టీ అధ్యక్షులు ఆచార్య నరేంద్రదేవ్ వివరించారు. కాంగ్రెస్ ధనికవర్గాలతోనిండి వున్నదేస్తున్నది. సోషలిస్టుపార్టీ జనసామాన్యంతోనిండి కృషి కావిస్తున్నది అనికూడా నరేంద్రదేవ్ అభయభేదాన్ని వివరించారు.

సోషలిస్టుపార్టీ కార్యవర్గ సమావేశం నిమిత్తం నాగపూర్‌లోనున్న సోషలిస్టులకు నాగపూర్ మున్సిపాలిటీ యిచ్చిన స్వాగత పత్రానికి సమాధానమిస్తూ ఆచార్య నరేంద్రదేవ్ పైవిధంగా అన్నారు.

దేశంలో ప్రజాస్వామిక ప్రభుత్వస్థాపనా వర్యకతకు వివరిస్తూ సోషలిస్టుపార్టీ ఆ లక్ష్యాలయంతోనే కృషిచేస్తున్నదని ఆయన అన్నారు.

"ప్రజలకు జాతీయ దృక్పథంతోనికి, అంతర్జాతీయ విషయాలపట్ల ఒక అభిప్రాయం కలుగుటకు సోషలిస్టుపార్టీ ఆ లక్ష్యాలయంతోనే కృషిచేస్తున్నదని ఆయన అన్నారు.

"ప్రజలకు జాతీయ దృక్పథంతోనికి, అంతర్జాతీయ విషయాలపట్ల ఒక అభిప్రాయం కలుగుటకు సోషలిస్టుపార్టీ ఆ దేశము మాందడుకు చేయుచేయు." అని నరేంద్రదేవ్ అన్నారు.

బోధను, బాస్వాడాలలో వ్యవసాయ ప్రణాళికలు

హైదరాబాదు, నవంబర్ 23:

భారత ప్రభుత్వ ఆహార వ్యవసాయ శాఖ మంత్రి గౌ. శ్రీ తిరుమలరావుగారి సలహాపైన హైదరాబాదు ప్రభుత్వపు వ్యవసాయశాఖ రచించిన సమగ్ర సంపూర్ణ ప్రణాళికను బోధన్, బాస్వాడాలలో మాదిరిగా సమగ్రాభివృద్ధికై ప్రవేశపెట్టుటకు నూతనదినదు. దీనివలన ఉద్యోగులకుమాత్రమే నియమించిరి. దీని ఫలితము నిజామాబాదు మొత్తం జిల్లాలలో కనిపెట్టింది.

1. తారీ: 1950-51

బోధన్‌లో సరి వ్యవసాయముల ఏరియా 1950-51 సంవత్సరములో బాస్వాడాలో 15,13 ఎకరాలు, బోధన్‌లో 13,126 ఎకరాలు. మొత్తం దాదాపు 29 వేల ఎకరాల పొలం పాసుబడిలో ఉన్నది. ఇప్పుడు యీ కిందట వివరించిన పద్ధతులను అమలు పరచుటద్వారా ఈ రెండు తాలూకాలలో సరివంటను పెంచుటకు నూతనదినదు.

మూడువేల ఎకరాలకు సరి పడే వరకు భూమైన సుంది పనిత్తనాలు (హెచ్. ఎస్. 12, హెచ్.ఎస్. 19, హెచ్. ఎస్. 47) పంపకము జరుగుచున్నది. అందులో 300 ఎకరాలు మొదటి తరగతి భూమి 2,700 ఎకరాలు రెండవ తరగతి భూమి.

ఎకరానికి 30 పౌండ్లు ప్రకారం, 3 టన్నులవరకు పచ్చి ఎరువు [పిల్లిపిసర] పంపకము జరుగుచున్నది. అది ఇరుమంచు రెండువేల ఎకరాలకు సరిపడును.

బాస్వాడ 29 వేల ఎకరాలభూమికి సరిపడే రీతి ఈసగపిండి ఇతర భూమిరకములైన ఎరువుల పంపకము జరుగుచున్నది. ఎకరానికి రెండు బస్తాల చొప్పున ఈసగపిండి అర బస్తా అమోనియా, సల్ఫేటు, రేక రెండు బస్తాల కలిమిశ్రమము ఎరువు పంపకాలు, రేక ఒక బస్తా ఎరువు మిశ్రమము కొత్తదిగాని పంపబడుచున్నది. ఈ రెండు తాలూకాలలో సరి, జొన్న భూములలో మొలకల సంరక్షణ పద్ధతులు పూర్తిగా అవలంబింపబడును. ముఖ్యముగ వరికి తెగులు నివారణకు కిరిమిహార్ ఔషధములనే అపుట, మొల్గుజారీ పద్ధతి వసూలు సమయములో వ్యవసాయ దారులనుండి రసాయనాలు చేత ఈ ఔషధము పట్టిన ధరను వసూలు చేయబడును. జొన్న పైరుకు తగిలే బూజును తొలగించే నిమిత్తమై సల్ఫర్ డ్యాస్టులు పంచబడును.

2. ఆదిః 1951-52.

బోధన్, బాస్వాడాలలో 1950-51 తారీలో సరివంటను అభివృద్ధిచేసే నిమిత్తమై పడిన పాట్లు ఫలితములు 1951-52 ఆదిలోకూడా అమలు ఎరవ జరగవలెను. ఆ ఉద్యమపు వివరాలు ఈక్రింది విధముగా ఉండగలవు:

1. 33 ఎకరాలకు సరిపడే సుంది పనిత్తనాల పంపకము అందులో పాట్లుపందల ఎకరాలు మొదటితరగతిభూమి, 6 వేల ఎకరాలు రెండవ తరగతి భూమి, మిగతా భూమి మూడవ తరగతిలో ఉండగలదు.

2. బాస్వాడా తాలూకాలో 50 ఎకరాలకు సరిపడే పచ్చి ఎరువు పంపకము, ఆదిలో పనము భూమిలో పాతిపెట్టు, మిగిలిన పనము పిల్లి పిసరు ఉపయోగింప బడును.

3. పచ్చి ఎరువు పంపిణీ భాగములో తప్ప 1951-52 రబీపైరు క్రింద కలిపేటి పని పొలంలో అంతటా సరిపడేటట్లు భూమి రాల పంపకము.

బోధన్, బాస్వాడా తాలూకాల్లో 66 వేల ఎకరాల మొత్తం ఆదీ పొలములో 10 వేల ఎకరాలకుపైన చిన్నబడిన విధముగా పచ్చి ఎరువు సరిపడును. 50 వేల ఎకరాలకు సరి ఎరువు మిశ్రమము ఎకరానికి ఒక బస్తా చొప్పున ఎరువు చేయబడును.

4. ఒక వెయ్యికి మించిన జనాభా గల గ్రామాల అన్నిటిలోను 6 వేల సరి పొలాన్ని పారదర్శకం చేసే కంపోస్టు తయారుచేయుట.

5. యీ రెండు తాలూకాలలో మొత్తం సరి, జొన్న పొలాలలో మొలకల సంరక్షణ పద్ధతులు అమలు పరచుట.

3. తారీ. 1951-52.

కడదిన తాయరోని పద్ధతులనే ఇందులో కూడ అవలంబించ బడును.

నిజామాబాద్ మొత్తం జిల్లాలకు సరిపడే మందిరపు పనిత్తనాలు చాలినన్ని ఉండగలవు.

6 వేల ఎకరాలకు సరిపడే పచ్చి ఎరువు విత్తనాలు (పిల్లిపిసర) బోధన్ తాలూకా రైతులకు పంచిపెట్ట బడును.

నిజామాబాదు జిల్లాలో మొత్తం తావీ పొలము ఇరుమంచు 80 వేల ఎకరాలు ఉండగలదు. ఇందులో బోధన్ తాలూకాలో 6 వేల ఎకరాలకు కంపోస్టు తాడబడును. కాబట్టి జిల్లాలోని మిగతా 70 వేల ఎకరాలకు సరి ఎరువు మిశ్రమము సరఫరా చేయబడును.

ఇతర తాలూకాలలో కంటే తావీలో పొలాలకు తెగుళ్ళు తగలడం చాలాతక్కువగా ఉంటుంది కాబట్టి అన్ని విధములైన మొలకల సంరక్షణ పద్ధతులు తీసుకొనబడును.

1952-53 ఆదీ, ఆతరువాత నిజామాబాదు జిల్లా మొత్తంగా సరఫరాలు జోధనలకు సంబంధించిన మంది పనిత్తనాలు సరిపడే విధముగా ఉండగలవు. పరిపైనకు అవసరమైన ఎరువులు కూడ పూర్తిగా ఉండగలవు.

ధాన్యేతర ఆహారముల సరఫరా

మహిళల ఆహార సమావేశపు ప్రయత్నాలు

హైదరాబాదు, నవంబరు 23

శ్రీమతి శ. వెల్లోడీ అధ్యక్షతలో నవంబర్ 22, 1950 తారీఖున జరిగిన మహిళల ఆహార సమావేశపు కార్యకారిణీ సంఘము ప్రజలకు అనువైన ధాన్యేతర ఆహార వస్తువు సూచనలను గూర్చి చర్చించబడినది.

ధనికులలో సర్వసాధారణంగా వేసిన ధాన్యేతర ఆహారములు ఉపయోగము, వాటి సరఫరా చాలా తక్కువగా ఉన్నవని సభ్యురాండ్రపు తెలుపబడినది. ఈ ధాన్యేతర ఆహారములను ధాన్య సమృద్ధిగల ప్రాంతాలనుండి సరఫరా ఏర్పాట్లు చేయుటకు ఈసమావేశం నిర్ణయించింది.

సెక్రటేరియట్ ఆవరణములో ఒక బాస్కెట్ బాల్ కోర్టు నూతన ప్రదేశపెట్టి, ఆంగీకరించినదిగా ధాన్యేతర ఆహారముల విలువను గూర్చి ఇచ్చిన తీర్మానములు పత్రికా ఆహారపంపు సమావేశకర్తలకు ఇవ్వబడినవి. వారు ఈ తీర్మానములను విరివిగా చెప్పుటకు ప్రత్యేక తరగతులను నడుపగలరు.

ఈ విషయంలో పరీక్షలు జరిపి వాటిలో నెగ్గిన అభ్యర్థులకు యోగ్యతా పత్రములను ఇచ్చుటకు ఈసంఘమువారు తలపెట్టారు. ఆహార సంఘాలు జిల్లాలలో చాలావరకు ఏర్పడినప్పటికి ఆ సంఘ సభ్యులు ఈ ప్రాంతాలలో ప్రచారము చేసి ఆ ప్రజలకు పని అభివృద్ధికరంగా జరుగుచున్నదా అని చూచుటకు అంగీకరించినారు.

ధాన్యేతర ఆహారాలను ప్రచారముగ సరఫరా ఏర్పాట్లు జరిపే నిమిత్తమై డిసెంబర్ 2, 1950 తారీఖున సాయంత్రం 4-30 గంటలకు మోజంజాహీ మార్కెట్‌దగ్గర విజయకారావు ఇంటిలో రేషన్ దుకాణదార్లు, రేషన్ ఇన్‌స్పెక్టర్ల సమావేశము ఒకటి జరుపుటకు నిర్ణయించ బైనది. ఈ సమావేశములో శ్రీమతి దుర్గాబాయి దేశ్‌ముఖ్, శ్రీమతి దయాబర్నస్, శ్రీమతి సంగం లక్ష్మీబాయి ప్రసంగిస్తారు.

హిందూకోడ్ బిల్లుపై చర్చ

జరుపక కూడదని కొందరి భావన

న్యూఢిల్లీ, నవంబరు 24

భారత ప్రభుత్వం తలపెట్టిన వివాహాది వ్యవహారాలలో కూడిన హిందూ కోడ్‌బిల్లుపై యీ పార్లమెంటు సెషన్‌లో చర్చ జరుగుతుంది.

ఈ బిల్లుపై చర్చ జరగకూడదని పార్లమెంటు సెక్రటేరియట్‌కు పోలీడన్ని లేఖలు చేరాయి.

హిందూ కోడ్ బిల్లులో సూచించే సవరణలు సూచించ వలసిందిగా కోరుతూ డాక్టరు బి. ఆర్. అంబేద్కర్ హిందూ కోడ్ సమావేశం సందర్భంలో చేసిన ప్రకటన ప్రకారం పార్లమెంటు సభ్యులకు అందజేయబడ్డాయి.

మునిసిపల్ కార్పొరేషన్ బిల్లు

రిపబ్లిక్ అధ్యక్షుని ఆమోదం

హైదరాబాద్ నవంబర్ 25

హైదరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్ బిల్లుకు ఇండియా రిపబ్లిక్ అధ్యక్షులు డాక్టర్ రాజేంద్ర ప్రసాద్ తమ ఆమోదాన్ని తెలిపారు. దీన్ని అనుసరించి హైదరాబాద్ నగరం హైదరాబాద్ మునిసిపాలిటీలు మేయర్లుగల కార్పొరేషన్‌లుగా మార్చబడుతుంది. ఈ చట్టాన్ని అనుసరించి మునిసిపల్ ఎన్నికలు జరపవలసిన తేదీలో తగిన చర్యలు తీసుకోబడగలవని అధికార వర్గాలు వ్యాఖ్యానించాయి.

తిమ్మాపురం అడవుల్లో 5 గురు విద్రోహుల వధ

హైదరాబాద్, నవంబర్ 26

వరంగల్ జిల్లా తిమ్మాపూర్ అడవుల్లో అయిదుగురు విద్రోహులు వధింపబడినట్లు తెలుస్తున్నది. నవంబర్ 21 తేదీనాడు పోలీస్ పార్టీకి కమ్యూనిస్టుల ఒక దళానికి సంఘర్షణ జరిగింది.

ఇండియా అధీనంలో ఉన్న జమ్మూ ప్రాంతంలోకి పాకిస్థానీయుల దొంగరాక

శ్రీనగర్, నవంబరు 24

సందమైళ్ళ దూరం వ్యాపించి ఉన్న పూంచ్ రాజౌరీ ప్రాంతంనుండి యుద్ధవిరమణ రేఖదాటి పెద్దసంఖ్యలో పాకిస్థానీయులు భారతసేనల యాజమాన్యాన ఉన్న భారత ప్రాంతంలోకి దొరబడుతున్నట్లు యు. పి. ఐ. కి విశ్వసనీయంగా తెలియవస్తున్నది.

భారతప్రభుత్వ ప్రాంతాల ఆర్థిక స్థోమతను చెడగొట్టి ఒక విశిష్టమైన మతవిషయిక అవహాన్ని రెకెత్తించాలన్న దురూహతో యీ విధంగా పాకిస్థాన్ ఒక కుట్ర తలపెట్టినట్లు భావించ బడుతున్నది.

పూంచ్ రాజౌరీ ప్రాంతంలో భారత ప్రభుత్వాధీన ప్రాంతాల్లో దొరబడడానికి యుద్ధ విరమణ రేఖదాటి దాదాపు 21000 మంది పాకిస్థానీ ముస్లిము సాధారణం లోపం కాదు ఉన్నారు. ఈ యుద్ధవిరమణరేఖను దాటడానికి గాను ఇంకా చాలామంది పాకిస్థాన్ ప్రభుత్వం పంపిస్తున్నట్లు వార్తలు చేయబడ్డాయి.

నేపాల్ బాలరాజు ప్రభుత్వ పరిగణన

ఇండియా వైముఖ్యంపట్ల అధికార వార్తేమీ రాలేదు

న్యూఢిల్లీ నవంబరు 23

నేపాల్‌కు ప్రస్తుతం రాజుగా నియమించబడిన బాలరాజు జ్ఞానేంద్రుని ప్రభుత్వాన్ని పరిగణించకూడదని భారత ప్రభుత్వం నిశ్చయించుకొన్నట్లు యీంతవరకు అధికారికంగా వార్తరాలేదు, ప్రకటనకూడా జరుగలేదు.

ఎ.ఐ.సి.సి. సమావేశం అహ్మదాబాదులో

1951 జనవరి 29,30,31 లో

న్యూఢిల్లీ నవంబరు 24

వచ్చేనెల అఖిల భారత కాంగ్రెస్ కమిటి 1951 జనవరి 29,30,31 తేదీలో అహ్మదాబాద్‌లో జరపడానికి కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ యీ దినయత్న సమావేశంలో నిర్ణయించింది.

కాంగ్రెస్ నిబంధనావళికి సూచింపబడిన వివిధ సవరణలను గురించి చర్చించడానికి గాను యీ ఎ.ఐ.సి.సి. సమావేశం ఏర్పాటు చేయబడింది.

అమెరికా కళా పరిషత్

గౌరవసభ్యునిగా శ్రీ నెహ్రూ ఎన్నిక

న్యూయార్క్ నవంబరు 24

అమెరికా కళా పరిషత్ (అమెరికన్ ఎకాడమీ ఆఫ్ ఆర్ట్సు అండ్ లిటరేచర్స్) గౌరవ సభ్యులుగా భారత ప్రధానమంత్రి శ్రీ జవహర్‌లాల్ నెహ్రూ ఎన్నుకోబడ్డారు.

ఈ పరిషత్‌కు యీ విధంగా ఎన్నుకోబడ్డ యితరులు: అర్నాల్డ్ జె. ట్యాంబీ (బ్రిటిష్ చారిత్రక పరిశోధకుడు), ఆండ్రే గయిడ్ (ఫ్రెంచి నవలా రచయిత), ఇగ్నాజియో సిలోనీ (ఇటలీ నవలా రచయిత)

వివిధ దేశాల కళాత్మక సాంస్కృతిక సమైక్యతకోసం యీ ఎకాడమీ కృషిచేయుటకు సంకల్పించుకొన్నది.

నేపాలుకు ఉత్తర ప్రత్యుత్తరాలు

ఉద్యమం ప్రారంభమైనాక తిరిగి నవంబరు 24న ప్రారంభం

న్యూఢిల్లీ నవంబరు 24

నేపాల్‌లో ప్రజోద్యమం ప్రారంభమయిన పిమ్మట మొట్టమొదటి సారిగా యీనాడు న్యూఢిల్లీ నుండి ఉత్తరాలు తీసుకొని ఒక విమానం ఖాట్మండ్‌కు పయనమై వెళ్ళింది. అదితిరిగి తచ్చేటప్పుడు ఖాట్మండ్ నుండి ఉత్తరాలు తీసుకు వస్తుంది.

మద్రాసునూలుకోటా

ఎక్కువచేయవలసిందిగా కోరినకోర్కె తోసివేత

మద్రాసు, నవంబరు 24

మద్రాసురాష్ట్రంలోని చేనేత పరిశ్రమను దెబ్బతిన్నందున ఏర్పడిన సూత్ర కొరతను తీర్చుటకోసం ఎక్కువ సూత్రాలకోటా కేటాయించ వలసిందిగా కేంద్ర ప్రభుత్వాన్ని అభ్యర్థించిన మద్రాసుప్రభుత్వ అభ్యర్థనను కేంద్ర ప్రభుత్వం మన్నించలేదు.

కాన్పూరుమిల్లు మూసివేత

5 వేలమందికార్మికులకు నిరుద్యోగం

కాన్పూరు, నవంబరు 23

కాన్పూరులోని న్యూఎంపిరియా మిల్లు కార్మికులంతా మేనేజిమెంటు మిల్లు కాళ్ళలన్నింటిని మూసివేసి కార్మికుల్ని వంచించి వేయడంవల్ల నిరుద్యోగులయ్యారు వీరు మొత్తం 5 వేలమందిఉన్నారు. మిల్లులోని స్పిన్నింగ్ కాళ్ళకాన్నికులు సమ్మెజరిపిన ఫలితంగా మేనేజిమెంటు అన్నికాళ్ళల్ని మూసివేసింది.

నిన్నటిరోజున స్పిన్నింగ్ కాళ్ళకు చెందిన ఒక అధికారి ఒక కార్మికునిమీద దౌర్జన్యం జరిపినప్పటికి గాయాలు జరిగినట్లు తెలుస్తున్నది. అధికారివర్గం యీ ఆరోపణను కాదంటూ ఎదిరిచుచుంది కార్మికుల్ని పనిలోనుండి తొలగించింది. దానిపై స్పిన్నింగ్ కాళ్ళఅంతా సమ్మెచేసింది. మిల్లులో పనిచేయడం మానివేయడం పనిలేని కారణంపై మిల్లు యజమానులు మిగిలిన పని వారి నికూడా తొలగించారు.

నూతన పార్కువద్ద ఘోరమైన రైలు ప్రమాదం

77 మంది మరణం, 40 మంది గాయాలు

న్యూయార్క్ నవంబరు 23

ఈ వేళ న్యూయార్క్ నగరం [illegible] ప్రక్కల జరిగిన రైలు ప్రమాదంలో [illegible] మంది చనిపోయారు. 150 గాయపడ్డారు. ఇంతపెద్ద ప్రమాదం యిటీవల ఎన్నడు లేదు.

ప్రమాదానికి గురిఅయిన రైలు సరి స్థితిలో లేకపోయి నుద్దుకున్నది. బోగీలు పక్కకు మళ్ళుతూ అయ్యాయి.

వెంటనే అక్కడికి 70 మంది డాక్టర్లు వెళ్ళి గాయపడ్డవారికి చికిత్స జరిపించారు. ఈ ప్రమాద కారణమేమిటో తెలుసుకోవడానికి విచారణ జరిపించబడుతున్నది.

రెండితల గొర్రెల్ని తయారు చేసే ఇంజక్షన్

వాషింగ్టన్ నవంబరు 23

మామూలుగా ఏడాదికి ఒక్కసారి యీనే గొర్రెలను ఏడాదికి రెండుసార్లు యీనేట్లు చేసే హార్మోన్ ఇంజక్షన్ అమెరికా పరిశోధక మండలివారు కనుగొన్నారు. ఈ ఇంజక్షన్లు సరిగా పనిచేస్తాయని కూడా పరిశోధించడం జరిగింది.

గొర్రెకు సాధారణంగా రెండు ఉండవని పొట్టభాగంమీద యీ ఇంజక్షన్ యివ్వబడుతుంది. ఫలితం ఒకవారం లోపలో బయటపడుతుంది.

దున్నుదున్నుము నైత!

(శ్రీ మదుపు శేషారావు బి.ఏ)

దున్నుదున్నుము నేల దున్నరా రైతా
దున్ని దేశానికి అన్నంబు నీరా॥

బంగారు రత్నాలు పండించు భూమిరా
భాగ్యాల కిరవైన భరత దేశమురా॥

పాడి పంటలు పొంగి పారెరా ఇచట
బహుధాన్య సంపదల్ పరగెరా ఇచట॥

గోమాత కృష్టలుగల క్షేత్రమిదిరా
మినువాక సింధాల గనినట్టి అల్లలో॥

ఖండ ఖండాలకు తిండి నందేదిరా
"త్రాలు పొంగినయట్టి జీవగ"డ్డిదిరా॥

పార్టీల గెలుపుకై బలిసేవు కాకురా
నీకాయ కష్టమే నీకు జయమిచ్చురా॥

నిండు స్వాతంత్ర్యంబు నెగడు నీభూమిలో
కొలత బత్తెంబుల కొరతింక నేలరా॥

నీవు కష్టించినా నువుపాటుపడినా
కరవు మనదేశాన కలుగ బోదెందురా॥

దున్నుదున్నుము నేల దున్నరా రైతా
దున్ని దేశానికి అన్నంబు నీరా॥

కొరియాపట్లు ప్రవర్తించినట్లే మాపట్లనూ ప్రవర్తించాలి

యూనోకు టిబెట్ విజ్ఞాపన సారాంశం

లేక్‌సాస్, నవంబరు 24

"కొరియాలో అంతర్జాతీయ శక్తులజోక్యం వల్ల దండయాత్రి అనుభవించి, ప్రస్తుతం టిబెట్‌మీద కూడా దండయాత్ర సాగుచున్నది. దండయాత్ర ఆపబడగలదనీ స్వాతంత్ర్యం సుస్థాపితం కావించ బడగలదనీ విశ్వసించుతూ మేము టిబెట్‌లో జరుగుతున్న విషయాల్ని యూనోకు వివరిస్తున్నాం." అని టిబెట్ పైచీనా దండయాత్రను ఆపి శాంతిస్థాపన కావించ వలసిందిగా కోరుతూ యూనోకు టిబెట్ చేసుకున్న విజ్ఞాపనలో ఉదహరించబడింది.

జాతీయ సమితి కాన్సిల్ (టిబెట్ మంత్రివర్గం) కలసి తయారు చేసిన యీ విజ్ఞాపనలో 2 వేల మాటలు న్నాయి. దీనిని టిబెట్ వంచాంగం ప్రకారం ఇనాక్ట్రైల్ నెల 27 వ తేదీన (నవంబరు) దలైలామా అంగీకరించి దీనిపై సంతకం పెట్టారు.

ఈ విజ్ఞాపనలో 1912 పూర్వం టిబెటుకు చైనాకుగల సంబంధాల చరిత్ర వివరించబడింది. ఈసంబంధం పూర్తి అధ్యయనమైనదేగాని రాజకీయమైనది కాదని యీ విజ్ఞాపనలో వివరించబడింది. 13 వ దలైలామా పరిపాలనలో టిబెట్ చైనాతో ఎట్టి సంబంధమూలేని సర్వస్వాతంత్ర్యాన్ని ప్రకటించింది. చైనా టిబెట్‌ల సంబంధాలు 1911 లో చైనా విప్లవ సందర్భంలో మంచూరియా రాజవంశ ఏలుబడిని కూలించడంతో తెగతెంపులైంది. అప్పటినుండి టిబెట్ బయటి ఆదేశాల్లో సమ్మిళితం అయి [illegible] భారతదేశాన్ని అంతర్జాతీయ సమస్యగా ఆర్థిస్తూ వచ్చింది.

చైనా ఆధిపత్యాన్ని టిబెట్ ఎన్నడూ అంగీకరించలేదనీ ఆదేశం టిబెట్ చైనాతో 1949 నుండి రాయబార సంబంధాల్ని కూడా తెగతెంపులు చేసుకుందనీకూడా యీ విజ్ఞాపన వివరిస్తున్నది.

చైనా కావించిన దండయాత్ర వివరాలను అందనూ వివరక టిబెటు సమస్యపరిష్కారం యూనో చేతుల్లో ఉండబడిందని యీ విజ్ఞాపనలో టిబెట్ మంత్రివర్గం విపులపరచింది.

టెంపరరీ క్లర్కులు

మద్రాసు ప్రభుత్వం క్రమానుగతం చెయ్యడానికి ఆలోచన

మద్రాసు నవంబరు 24

మద్రాసు సెక్రటేరియట్ సర్వీసు, మద్రాసు మినిస్టీరియల్ సర్వీసు, మద్రాసు జుడీషియల్ మినిస్టీరియల్ సర్వీసులో పనిచేస్తున్న టెంపరరీ క్లర్కులను, టైపిస్టులను తీసుకొని క్రమానుగతం కావించడానికి గాను మద్రాసు ప్రభుత్వం పరిశీలిస్తున్నదని యీనాడు శాసనసభలో ఆర్థిక మంత్రి శ్రీ వి. గోపాల రెడ్డి తెలిపారు.

రకరకాల్యూబరీ ఇంజిన్ మరియు ఇంజిన్ పార్టులు
ఉదాహరణకు బ్రిటిష్ ఆయిల్ ఇంజన్లు

OIL ENGINES
MADE IN ENGLAND

IMPERIAL
KEIGHLEY
HORIZONTAL COLD START
CRUDE OIL ENGINES
23/25 B.H.P., 400 R.P.M.
13/16 B.H.P., 490 R.P.M.





RUSSELL NEWBERY
COLD START DIESEL
OIL ENGINES
7/10 B.H.P., 800/1200 R.P.M.
10/12 B.H.P., 1200/1500 R.P.M.
Also Bigger Sizes upto 100 B.H.P.

• THE NEW
CAMPBELL
HORIZONTAL COLD
START INDUSTRIAL
ENGINES
13/14 B.H.P., 450 R.P.M.



ఈ ఇంజన్లు స్టేటులోని అనేక ప్రాంతాలలో ఉపయోగించబడుచున్నవి
వివరాలకు వ్రాయండి:-

ఇండియాకు సోల్ ఏజెంట్లు:-
జయమ్స్ ఇంజనీరింగ్
కంపెని
(హెడ్డాఫీసు బొంబాయి)
8568, జేముబజార్ సికింద్రాబాదు
Prakash

రమ్యమయిన 3 వ వారం
శ్రీ కృష్ణా టాకీసు ... ... సూర్యాపేటలో
బి. ఏ. సుబ్బారావు అండ్ శోభనాచల వారి
పల్లెటూరి పిల్ల (తెలుగు)
తారలు ...
అంజలి ... నాగేశ్వరరావు ... కనకం ... ఎస్. టి. రామారావు
మరియు లప్పం ... టప్పం
మాచి అనందించండి
పూర్ణా రిలీజు

నేటి రాత్రి) 3 వ వారము నేటి రాత్రి)
'అదృష్ట దీపుడు'
తారాగణం:— నారాయణరావు, ముక్కామల, సూర్యకుమారి
లలిత - పద్మిని.
ప్రతిరోజు రెండాటలు:- 6-30, 10 గంటలు రాత్రి.
రాజేశ్వర్ టాకీస్ సికింద్రాబాదు
విక్టరీ టాకీస్ వరంగల్లు
చమరియాటాకీస్ డిస్ట్రిబ్యూటర్సు వారా విడుదల
కంసుబే ఫోన్ నం: 7165 సికింద్రాబాదు

రాబోవుచిత్రం "బర్సాత్"

మాతరువాతి విడుదల
రతన్ పిక్చర్స్ వారి
'చార్ దిన్'
(హిందీ)
సురయ్యా, శ్యాం, జయంత్, ఓ. పి. కాశ్లు నటించిన చిత్రం.
ఒక భారతీయ కుటుంబంలో
పాశ్చాత్య పాశ్చాత్య వివాహాల మేళవింపులను చెబుతున్న కథ.
మినర్వా టాకీస్
అక్సాహౌస్ఫీస్ ఫోన్ నంబరు 7419 సికింద్రాబాదు

పాత్రఫలములు

లంకా లక్ష్మీ సూర్యప్రకాశ శాస్త్రి

[జాతక, ముహూర్త, పంచాంగ గణితజ్ఞులు]

27 నవంబరు సోమవారం మొదలు 3 డిశంబరు ఆదివారం వరకు

గ్రహ స్థితి :-

కన్యలో శని, కేతువులు, వృశ్చికంలో రవి, బుధ, శుక్రులు, 28 నుంచి ధనస్సులో బుధుడు, ధనస్సులోకి శుక్రుడు, కుంభంలో గురువు, మీనంలో రాహువు, మిథున కర్కాటక, సింహ, కన్యరాశులలో చంద్రుడు సంచరించెదరు.

ఫ రా:-

జన్మనక్షత్రము ననుసరించి ఆ మాసాలకు ఫలములు గ్రహింపవలెను. అట్లు పద్ధతిచే ఫలితములు కొన్ని మారవచ్చును. గాన వీటిని పరమ ప్రమాణములుగా భావించరాదు.

మేషం :-

అశ్విని, భరణి, కృత్తిక 1 పాదం

ఈ వారం మీకు ధనలాభ కరమైనదిగానే కనబడుచున్నది. రాదని నిరాశ చేసుకొన్న ధనం ఆ ప్రయత్నంగా అది వస్తుంది. అవసరానికి తగినట్లు ఉత్సాహ వంతులను కార్యకుశలుల సహాయం లభిస్తుంది. మిత్రుల నిరసించి తొలగిపోయిన మనుష్యులు కొందరు తిరిగి మీవద్దకు చేరి మీ సహాయం కోసం ఎదురుచూస్తున్నారు. మీరు సంబంధములేని వ్యవహారములను గురించిన ఆలోచనలు ఎక్కువగా ఈ వారంలో మిత్రులను బాధిస్తవి. మీ కన్న తక్కువ హోదాలో వున్న వారితో కలహించుట వలని వచ్చేటట్లు కనపడుచున్నది. 28, 29 లలో వ్యాపారాల్లో ధనలాభం మిత్ర సమాగమం.

వృషభం :-

కృత్తిక 2, 3, 4, పా, రోహిణి, మృగశిర 1, 2 పాదం

ఈ వారం మందు మీ జీవితము అనంతపరిశీలనగానూ కొంతిరహితమునగానూ యుండును. కుటుంబవిషయాలనుగురించి శ్రేయోభిలాషులు, అధికంగా యుండుటయు, మంచిదేయయినను చెడు ఎదురగుటయు తటస్థించుచుండును. మీరు ఎంత న్యాయంగా ప్రవర్తించినా అనుకున్నా అపార్థము, అన్యాయము మీకే సంభవించుచుండును. ముఖ్యంగా ఆర్థిక కుటుంబపరిస్థితులలో మీబుద్ధి సూక్ష్మతిలు మందగించి తలచినవనులు ఆకూ సమకూరలలో చేరచేరక విరాకుకలుగుచుండుచుంది. ఉద్యోగ వ్యాపారములకుసంబంధించినపనులు 28 నుంచి లాభకరంగా యుండగలవు. 29, 30 లలో మిత్రప్రవేశం, శ్రోత్రవారి పనులు.

మిథునం :-

మృగశిర 3, 4 పా, ఆరుద్ర, పునర్వసు 1, 2, 3 పాదములు

ఈ వారంలో మీగృహ పరిస్థితులు స్థిరాస్తివిషయము తలక్రిందులుగా కనపడును. ఉద్యోగ వ్యాపారములకు సంబంధించిన వ్యవహారము ప్రారంభంలో అనుకూలించునట్లు కనపడునుగాని చివరకు మీరనుకున్న తలాభికరంగా పూర్తిగా చేరదు. ఆప్తబంధువుల గురించిన పెద్దజ్ఞాపకాలు మూలకంగా అధికమగు శ్రమ కలుగును. కోర్టు కచేరీ పనులలో వెనుకముందు ఆలోచనలు ఎక్కువగా కలుగుచుండును. గాని ఆలోచనల కన్నింటి ఎక్కువగా కృషి చేసిన యెడల జయాంతంలో అనుకూలత కనపడును. 28, 29 స్త్రీవ్యయశేషగా వ్యాపారాలు లాభిస్తవి. సంఘంలో గౌరవం,

కర్కాటకం :-

పునర్వసు 4 పా, పుష్యమి, ఆశ్లేష

ఈ వారంలో మీప్రియాత్మీయుల సుఖంగా నెరవేరగల గృహసూచన వున్నది. దానికి తగినట్లుగా ఆప్తులకు మీకు చెడుగా నిలబడి సహాయంచేస్తారు. అయితే మీ మీద మీకు నమ్మకం తక్కువగాఉండడం వల్ల ధైర్యంతో ముందుకు అడుగువేయవలసిన సమయాలు వచ్చినా అట్టి అవకాశాలను జారవిడుచుకోవటం జరుగుతుంది. ధనార్జన ప్రయత్నాలలో ఇతరుల పోటీలు పెట్టుకోవద్దు. కృత్తి వ్యాపారాలనుగురించి ఆరంభంలో చికాకుగాయున్న జాతకంకు లాభించగల సూచనలున్నవి. 1, 2 తేదీలలో వ్యాపార లాభం బంధు సమాగమం, శుభ కార్యాలోచనలు.

సింహం :-

మఘ, పుబ్బ, ఉత్తర 1 పాదం,

ఈ వారమందు మీగృహ పరిస్థితి కొంచం నిరుత్సాహంగానే కనిపించును. గృహమందు పేద్కులు, వినోదములు జరిగినా మీకుమాత్రి మంత ఉత్సాహకరంగా యుండదు. ఆరోగ్యము గూడా కొంచం అసంతృప్తిగానేవుంటుంది ఉద్యోగ వ్యాపారములలో అభివృద్ధికి సూచనలు కనిపించవు పనులుమ్యాదలు కాగా మరుగాటికై అధికంగా శ్రమపడవలసి వస్తుంది. కోర్టు కచేరీ వ్యవహారములు అధికమగు శ్రమను కలిగించుచుండుచుండును. సం

వారాంతంకు మీ అభిప్రాయానికి విరుద్ధంగా తిండగల సూచన అన్నవి. కోర్టు కచేరీ పనులలో జయం లభిస్తుంది. సంఘంలో గౌరవం, పలుకుబడి పెరుగుతుంది. 1,2 లలో శరీర అస్వస్థత, దుబారా ఖర్చు.

కుంభం

ధనిష్ఠ 3,4 పా, శతభిషం, పూర్వాభాద్ర 1,2,3 పాదములు

లోగా కంటె మంచి పరిస్థితులేవి ఈ వారంలో మీకు కనిపించవు. అయితే లౌకిక వ్యవహారాల్లో మీకు అడ్డు తగులుతూ వచ్చిన మనుష్యులు ఇకమంచి మీ కార్యక్రమాలకు అడ్డుగారు అందువల్ల ముందుముందు మీ విరోధుల పెరుగుకోకుండానికి లేక వ్యవహార పనులను కొనసాగించుకోవటానికి అని అనుకూలంగా వుంటుంది. కుటుంబంలోని వారు మీ స్వభావాన్ని అనుసరించి నడుచుకోక పోవటంవల్ల అభిప్రాయ భేదాలు ఏర్పడి మనస్సుకు చికాకు కలుగుతుంటుంది. ఉద్యోగ వ్యాపారాల్లో లోగాకంటె కొంచం అనుకూలమే కనపడుచున్నది. గాని 29,30 లలో శత్రువుల మూలంగా భయం, కుటుంబంలో చికాకులు కలుగును.

మీనం

పూర్వాభాద్ర 4 పా, ఉత్తరాభాద్ర, రేవతి

మీరు ఎంత జాగ్రత్తగా కాలం గడుపుకున్నదానికన్నా కొన్ని పనులు తలపని తలంపుగా తిప్పని పరిగా వచ్చి పడకవి. బాహ్యవిషయాలలో వుంటున్న చిక్కులు, ధన విషయంలో వున్న ఒత్తిడి సర్దుకోవటానికి అవకాశం లేక తిప్పలు బిగిరి అవుతుంటాయి. అనవసర ధన వ్యయము చేయవలసిన పనులలోకి బలవంతంగా దించుతారు. మీకు ఎవరి సహాయం కోసం ఎదురుచూస్తూ యుండటారో వారు కొన్ని ఇబ్బందులో బాధపడుతూ యుండటంవల్ల మీ ఆశ ఫలించకుండా పోగుంది. 1,2 లలో ఆడవారిలో చికాకులు, బంధువుల ఒత్తిడి కలుగును.

ఉచితము



ప్రసిద్ధిచెందిన వాచ్ ఆయిల్ నెం. 555 రు. డీలక్స్ వాడడంవల్ల పెరసిన కనులు కాస్తంగా వత్తి పడతాయి. కాజు రాలిపోవడం అవడమే బట్టకుండా అందమైన నిరు పాలు ఉంగరాల జుట్టు పెరగడానికోర్పడుతుంది. బట్టలను నివారించును. మెదడుకు చల్లదనాన్ని చేకూర్చుతుంది. సువాసన కలది. ఒక సీసా వెల రు. 2-12-0 అ పూర్తి కోర్సు మూడు సీసాలు రు. 6-8-0 అ. ఈ నూనెను గురించి ప్రజలలో ప్రచారం చెయ్యడం కోసం ప్రతి సీసాలో పాటు ఒక ఫ్రీ రిస్టువాచ్ (10 సం వత్సరాల గ్యారంటీ చెయ్యబడింది.) ఇవ్వబడుతున్నది. ఇక్కడ న్యూ గోల్డు ఉంగరం ఉచితంగా ఇవ్వబడుతుంది. నిల్వయి వాడుము.

మరా.. పరకు వచ్చకపోతే పర పూర్తిగా వాపసు చేస్తాము. మూడు సీసాలు ఒకరు కొనే వారికి పోస్టేజి ఉచితం. పైగా కాజులకు ఉంగరాలు 4 గడియారాలు కూడా. ఉచితంగా వస్తాయి. వెంటనే తెప్పించుకోండి, ఈ అవకాశం మించితే మళ్లీరాదు. ఉత్తర ప్రత్యుత్తరాలు ఇంగ్లీషులో మాత్రం జరపండి.

ISANYASI AYURVEDIC
Pharmacy (G.R.H.)
P.B. 95.
AMRITSAR

రేడియో
రిపేర్లలో
మంచి పేరును గమనించుడు
దీర్ఘ సేవ మరియు
శ్రవ్య ఆనందమునకు
అన్నా
రేడియో టెలివిజన్
ఇంజనీయర్లు
అమెరికాలో శిక్షణ పొందిన
ఇంజనీయర్
పర్యవేక్షణ క్రింద ప్రయివేటు
టెస్టింగు
లేబరేటరీ
2773 X మార్కెటు వీధి
సికింద్రాబాదు
[STD]

ఇందుకు
సన్‌లైట్
సబ్బుకారణము



బాదకుండగనే బట్టలను తెల్లగాను ప్రకాశవంతముగాను ఉతుకును!

M. 128-169 TL

భయంకర రోగాన్ని పారద్రోలండి!
జాండు వారి
మలేరియా మిక్చర్ వాడండి.
ఇది రోగమూలాన్ని వెను వెంటనే నాశనం చేయును.
జాండు ఫార్మాస్యూటికల్ వర్క్స్ లిమిటెడ్
బొంబాయి 4
సికింద్రాబాదు ఏజెంట్లు:- మెసర్సు డి. జె. పారఖ్ అండ్ జుమ్మనుసీదు సికింద్రాబాదు

సింగరేని కాలరీసు కంపెని లిమిటెడ్
టెలిగ్రాఫిక్ అడ్రసు: కోల్ మైన్సు టెలిఫోన్ నెం. 4766 రు
మెహరు మంజిల్ రెడ్ హిల్సు
హైదరాబాదు దక్కన్.

ప్రకటన

యిందుమూలమున తెలియజేయునదేమనగా 1950 సంవత్సరము డిసెంబరు 1వ తేదీనుండి కంపెనివారి రిజిస్టర్డు ఆఫీసు ప్రస్తుతము పనిచేయుచున్న మోయిన్ మంజిల్ చర్చిరోడ్డు హైదరాబాదు నుండి మెహరు మంజిల్ రెడ్ హిల్సు హైదరాబాదు దక్కన్‌కు మార్చబడును.

అందువలన కంపెనివారి సెక్రెటరీ ఆఫీసుకు సంబంధించిన షేరు డిబెంచర్లు, బాగ్గురవాణా, బాగ్గుకొరకు డబ్బు పంపించుట మరియు డబ్బు చెల్లించినందులకు రసీదులు మొదలగు ఉత్తర ప్రత్యుత్తరము లన్నియు పైనుదహరించిన అడ్రసుకే వ్రాయవలయును.

కంపెనివారి జనరల్ మేనేజరుయొక్క ఆఫీసు యిదివరకువలె క్రొత్త గూడెం, సింగరేనిపోస్టు, భద్రాచలంరోడ్ [యస్. యన్. రైల్వే] లో పనిచేయును. సింగరేని కాలరీసు కంపెని లిమిటెడ్ తరపున

ఇండస్ట్రియల్ ట్రస్టుషిప్పు

దార్వకా ప్రసాద్, సెక్రటరీ

బొంబాయి ఆంధ్ర శ్రమజీవులు.

వారి సాంఘిక జీవితము

శ్రీ సి. కిష్టయ్యరాజు

బొంబాయి ఆంధ్ర పారిశ్రామికులలో ఎక్కువ మంది తెలంగాణ ప్రాంతీయులు. వారిలో ముఖ్యమైనవి రెండు, తెగలు, పద్మశాలీయులు, మరియు హరిజనులు. వీరిద్దరి ఇక్కడి ఆంధ్రసంస్కృతిపై వీరి ప్రభావమే యెక్కువ, మొదట ఆంధ్రుల కాలూటిలోవారు; కాని కొంత మంది పద్మశాలీలు కొందరు స్థానికులు పిలుచు వారంటారు, ఇప్పుడిప్పుడే.

గిర్‌గాం ప్రాంతములో కొందరు తెలంగాణ బ్రాహ్మణులుగూడ వున్నారు. వీరి శంకర్ జిల్లా ధర్మపురి పేటలోని యెక్కువ మంది బ్రాహ్మణులు, ఇక్కడి బ్రాహ్మణులలో వున్నట్లు తెలుస్తుంది. హైదరాబాదు పాలకులను అనిపించుకొన్న, కొలదు లు, కెడ్డులు చాల తక్కువ, న్యూయార్క్ దేశ రోడ్డులో ఇద్దరు కనపడినారు. అక్కడక్కడ కొందరువుండి యుండవచ్చును- కొంతమంది పెద్ద వ్యాపారస్తులనుకన్న చిన్న చిన్న దుకాణదార్లు మనవాళ్ళు మొదటికి కనపడుచున్నారు- కామాటిపూరా, మున్నూర్‌వాడ్‌లో కొంతమందిమున్నారు. కాపులు బ్రాహ్మణులు మొత్తం, కామాటిపూరా, వర్లా దాదర్ మరియు యితరాలలో మిల్లు కార్మికులు, కల్యాణి రైల్వే స్టేషనుకంటి మొదలుకొని బొంబాయి కరకు, నిమ్నజాతులవారు ప్రతిచోట కనపడిస్తారు, రోడ్డు నిర్మాణ కూలీలుగా, మలాడ్, గోరేగాంవ్, విలేపార్లె మరియు అంధేరి మొదలైన స్థలాల్లో.

జి. ఐ. పి. మాటుంగాలో చాల మంది సుదాస్సీయులున్నారు. వారిలో చాలవరకు మధ్యతరగతి వారికి సంబంధించినవారు. అధికార అనధికార కార్యాలయాల్లో సెక్రటరీలు, సమస్థానాలు, ఎకౌంటెంట్లు మొదలగు పనులు చేస్తారు. కొందరు ఆంధ్రుల పక్షపాతి కాలాలు కలిగియున్నారు. కాని ఫోర్టు బొంబాయి, మలబార్ హిల్ మరియు, కులాబా దిక్కుగలరు. పెద్ద పెద్ద భవనాల్లో నివసిస్తారు.

ప్రస్తుతానికి స్వాతంత్ర్యం అంధ్రుల జీవితాలు కష్టపడుచే, కడి లేదనట్లు అందరు వర్ణిస్తారు. జీవిస్తారు. కొన్ని చోట్ల మాత్రమున్నాయి. అంతే లేదా.

భోజనం

మహారాష్ట్రీయులు, చాలమంది పంపారులతో వుంటారు. ఇక్కడవారు ఎక్కువ మంది స్థిర నివాసములుగూడ ఏర్పాటుచేసికొన్నారు. కాబట్టి వారి భోజన పద్ధతులు చాలవరకు మారలేదు. కాని ఉత్తర భారతీయులు, (యు. పి. బిహార్. మొ॥) వారు భార్యలను తెచ్చుకొనుట కష్టం, తెచ్చినవారు యేమి పనిచేయలేక (ఇంద్లుకట్టేకూలి పని తప్ప) కాబట్టి వారు ఎక్కువమందుగవారే వుంటారు. ఒక్కొక్క గదిలో పది యిరవై మంది యూనిట్టుగా వుంటారు. వారిది గృహజీవితము వలెగాని, హాస్టల్ జీవితము వలె గడుస్తుంది.

మన తెలుగు వారిది చాల విచిత్రముగా నూరింది భోజన వ్యవస్థ భార్యతోవున్న వ్యక్తిని బట్టి" తో వున్నాడని అంటారు అయినకు భార్య, పిల్లలు, వుంటారు. భార్య బీడీలు చేస్తుంది. కొందరు బిడ్డలుగూడ చేస్తారే బీడి (పొట్టపెట్టుట" అంటే బొంబాయి వాడు) ఎదమలలో, ఇనుపటి కర్ర దగ్గర సంబంధము వారికి పొట్టకు పెట్టును. ఇక్కడి కడిలో రెండు బట్టలంటే దానిని "బాగా భోజ" అంటారు. కొన్ని పొట్టకు పెట్టేవారుండు. వారివద్ద పెండ్లాము పిల్లలు లేనివారికు భోజనము చేయుదురు. ప్రతి ఒక పొట్టకుపెట్టే యజమానిభార్య నంబరేసి పెట్టును. భార్య చద్దులు మిల్లులోకి కూడి పోవును, పెట్టుపెట్టు యజమానురాలిభర్త కూడ మిల్లులోకి పనికి వెళ్ళితే నాకర్లను వుంచుకొనుదురు. ఒక్కొక్క యజమాని దగ్గర రెండు భోజనములుండును. (భోజన, పెట్టడం) ఒకటి "తిరిభోజ" మరియు "బండేభోజ" అనిపేర్లు. స్నానమునకు నీళ్ళు కొలతతో రెండు చెంబులు మరియు నీళ్ళు కొలతకు మించి పొట్టవారికి [illegible] ఈ ముత్తు 0-3-0 పెన్నీళ్ళకు, 0-8-0 భోజ పుటకు కలదు, 1-0-0రూపాయి చద్దిమిల్లుకోసి అందించబడును, 2-0-0 రూపాయిలకు పడు కొనుటకి అడ్డాలు, కొన్ని స్థలాల్లో. 30 పైసలకూడ రూపాయిలు చెల్లించవలసి యుండును. ఒక్కొక్క గదిలో 20 నుండి 30 మంది [illegible] పొట్టపెట్టు యజమాని రాలి శక్తానుసారం.

పిట్టలు:-

